క్లుప్తంగా

నిధులు వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ, రిసోర్స్ పర్సన్లు

కల్లూరు: ప్రభుత్వ పాఠశాలలకు విడుదలైన నిధులు మార్చి 31లోగా నిబంధనల మేరకు ఎస్ఎంసీ తీర్మాణం ప్రకారం ఖర్చు చేయాలని ఎంఈఓ దామోదర ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల ఎస్ఎంసీ, ఎస్ఎస్ఏ అకౌంట్స్‌కు విడుదలైన స్కూల్ కాంపోజిట్ గ్రాంట్ నిధులను పీఎఫ్ఎమ్ఎస్ ద్వారా వెండర్స్‌కు విడుదల చేయడం, వినియోగంపై ఎంఈఓ దామోదర ప్రసాద్, రిసోర్స్ పర్సన్‌లు జి.బాలాజి నాయక్, వంగా రామారావు, వీరస్వామిలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావు, మార్క్, వనదుర్గ, కృష్ణమోహన్, పాకాల రమేష్, రాయల నాగేశ్వరరావు, నాగు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న డిపో మేనేజర్ దేవదానం

ఎర్రుపాలెం: ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధిర డిపో మేనేజర్ దేవదానం కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని రింగ్‌సెంటర్‌లో ప్రయాణికులకు ఆయన అవగాహన కల్పించారు. ఆర్టీసీ అందిస్తున్న రాయితీలపై కళాకారుల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీఆర్ రెడ్డి, చిన్నం శ్రీనివాసరావు తదితరులున్నారు.

క్రీడా పోటీలు విజయవంతం చేయాలి

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ఈ నెల 21న నిర్వహించనున్న జెడ్పీ పాఠశాలల మండల స్థాయి అండర్–17 క్రీడా పోటీలను విజయవంతం చేయాలని పాఠశాల హెచ్ఎం బి.మురళీమోహన్‌రావు, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్ని కోరారు. శుక్రవారం పోటీల ఏర్పాట్లను వారు సమీక్షించారు. మొత్తం 210 మంది క్రీడాకారులు పలు పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పీఈటీలు మారాబత్తుల జమలయ్య, సాంబశివారెడ్డి, పీఎస్ పాఠశాల హెచ్ఎం దండెం సత్యనారయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుమ్మలను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



మాజీ మంత్రి తుమ్మలతో బీఆర్ఎస్ నాయకులు

మధిర: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని వారి స్వగృహం గండుగులపల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మొండితోక సుధాకర్‌రావు మాదాల రామారావు మరియు న్యాయవాది నెల్లూరు రవి, చెరుకూరి నాగార్జున కలిసి ఖమ్మం జిల్లా తాజా రాజకీయాలపై చర్చించారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడాలి

చింతకాని: వ్యవసాయ రంగాన్ని కాపాడాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రమేష్ అన్నారు. మండలంలోని నాగులవంచ గ్రామంలో శుక్రవారం రైతుసంఘం మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విదేశీయ సంస్థల ఒత్తిళ్లకు తలొగ్గి భారత వ్యవసాయ రంగాన్ని బలిచేయొద్దన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్, నాగేశ్వరరావు, ఉమ, జానికిరాములు, మాదిని రవి, రాము, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి వితరణ

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని గీతామందిరంలో గల శ్రీపార్థసారధి స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి వడ్డమూడి సత్యనారాయణ, శిరీష దంపతులు రూ.25,116లను అందించారు. శుక్రవారం ఈ నగదును ఆలయ కమిటీ నిర్వాహకులు గుడివాడ వెంకటేశ్వరరావు, తిరునగరి వెంకటనర్సయ్య, ఏపూరి పురుషోత్తమరావులకు అందించారు. అంతే కాకుండా అన్నప్రసాద వితరణకు నాళ్ల శ్రీనివాసరావు 25 కేజీల బియ్యం అందించారు.

ఎన్ఆర్ఐ వితరణ..

బోనకల్: మండలంలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన భాగం రాకేష్ బోనకల్ గ్రామ పంచాయతీకి రూ.30 వేలు విలువ చేసే 12 ఎల్ఈడీ వీధిలైట్లను సర్పంచ్ భూక్యా సైదానాయక్‌కు శుక్రవారం అందజేశారు.

హరితహారం.. అక్రమహారం!

● ఆది నుంచే అక్రమాలపై దృష్టి
● సంచుల్లో నాసిరకం మట్టి..



సంచుల్లో నింపేందుకు వాడుతున్న మట్టి



ఎర్ర మట్టితో నిండిన సంచులు

వేంసూరు: అధికారుల నిర్లక్ష్యం.. గుత్తేదారుల కక్కుర్తితో హరితహారాన్ని అభాసులపాలు చేస్తున్నారు. నర్సరీల్లో మొక్కను పెంచడానికి ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యం మేరకు సంచుల్లో నాణ్యమైన ఎర్రమట్టి, ఒండ్రుమట్టిలో పశువుల ఎరువుతో నింపాల్సి ఉన్నా.. నాసిరకమైన మట్టిని సంచుల్లో నింపుతూ విత్తనం మొలక దశలోనే అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం హరిత హారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇప్పటికే ఎనిమిది విడుతలు పూర్తి చేసుకుంది. ఇక తొమ్మిదో విడత హరితహారనికి అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ కార్యక్రమం జూన్‌లో ప్రారంభం కానుంది. ఇందుకు ఇప్పటీ నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తున్నారు. మొక్కలు పెంచే కార్యాచరణ ఇప్పటికే సిద్ధం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో ముందస్తు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కూలీలు సంచుల్లో మట్టి నింపుతూ, విత్తనాలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ పంచాయతీకి దాదాపుగా 10 వేల మొక్కలు చొప్పున పెంచాలన్నది లక్ష్యం కాగా ఇప్పటికే ఎక్కువ మొక్కలు నాటామని, స్థలాలు లేవని తక్కువగా పెంచుతున్నారు.

నాసిరకం మట్టి ..

నర్సరీల్లో మొక్కలు పెంచే దశ నుంచే అక్రమాలు మొదలయ్యాయని పలు గ్రామాలు ప్రజలు ఆరోపిస్తున్నారు. నాసిరకం మట్టిని నింపి కాసులకు కక్కుర్తిపడుతున్నారు. వాస్తవానికి నాణ్యమైన ఎర్ర, ఒండ్రు మట్టిని ఎరువుల మిశ్రమంతో కలిపి సంచుల్లో నింపాలి. అలా అమలు చేస్తున్నారో లేదో తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. కనీసం మట్టి జల్లెడ పట్టకుండానే సంచుల్లో నింపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం నల్లటి ప్లాస్టిక్ సంచుల్లో 50 శాతం ఎర్రమట్టి, 25 శాతం పశువుల ఎరువు, 25 శాతం నల్లమట్టి జల్లెడ పట్టి నింపాలి. కానీ పలు పంచాయతీల్లో ఈ విధానం అమలు కావడం లేదు. నర్సరీల్లో నేరుగా మట్టి పోసి నింపుతున్నారని, ఇప్పటి వరకు పశువుల ఎరువు వాడలేదని పలువురు వ్యక్తులు ఆరోపిస్తున్నారు. ఒక్కో మొక్క పెంచాడానికి ప్రభుత్వం రూ.9.56 చొప్పున ఖర్చు చేస్తుంది. నర్సరీల్లో మట్టి సేకరణ, పాలిథీన్ సంచుల్లో మట్టి నింపే ప్రక్రియ అత్యంత కీలకమైంది.

పర్యవేక్షిస్తున్నాం

నర్సరీల్లో విత్తనాలు నాటే ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ప్రభుత్వ నిబంధనల మేరకు మొక్కలు పెంచే సంచుల్లో మట్టి నింపాలని నిర్వాహకులకు తెలపడం జరిగింది. నాసి రకం మట్టి నింపిన పంచాయతీలపై చర్యలు తీసుకుంటాం.

– వీరేశం, ఎంపీడీఓ, వేంసూరు

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క

బోనకల్: మండలంలోని చిరునోముల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్కకు విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పాఠశాల భవనం కురుస్తుందని, రహదారి సౌకర్యం సక్రమంగా లేదని విద్యార్థులు విన్నవించారు. తక్షణమే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బోనకల్ నుంచి చిరునోముల ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని గ్రామస్తులు కోరగా ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు. చిరునోముల గ్రామ, ఎస్సీ కాలనీ మధ్య ఎన్నెస్పీ కాలువ ఉందని దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని కాలనీవాసులు వివరించగా ఎన్నెస్పీ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. అనంతరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచ్ ములకారపు రవి, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిశోర్, బందం నాగేశ్వరరావు, కుటుంబరావు, శాస్త్రీ, కర్నాటి కోటి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా..



ఎమ్మెల్యే సండ్రకు వినతిపత్రం అందిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్: రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పట్టణంలోని జవహన్‌నగర్‌లోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో శుక్రవారం పెన్షనర్ల దినోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సత్తుపల్లి సంఘ భవనం, పెండింగ్ పనుల ప్రతిపాదనలు అందించినట్లైతే తన నిధులు రూ.5 లక్షలతో పాటు, సింగరేణి నిధులను కూడా వినియోగిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కల్యాణ కృష్ణయ్య, ఎస్.సుబ్బయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దొడ్డా హైమావతి, మల్లూరు అంకమరాజు, ఏఎస్ ప్రకాశరావు, వనమారెడ్డి చెంచిరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, కృష్ణయ్య, సాంబశివరెడ్డి, వెంకటాచార్యులు, కమలకుమారి, గంగులబాబు, సీతారావమ్మ, బాబు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ స్థలం ఆర్టీసీకి బదలాయింపు



బదలాయింపు ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

కల్లూరు: పట్టణంలో ఆర్టీసీకి కేటాయించిన ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ స్థలం బదలాయింపు ప్రక్రియ శుక్రవారం పూర్తైంది. ఆర్అండ్‌బీ డీఈ శంకర్‌రావు, ఆర్టీసీ డీఈ అంజయ్యలు పాత బస్టాండ్ వద్ద ఆర్టీసి స్థలాన్ని, కొత్త బస్టాండ్ వద్ద ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ స్థలాన్ని కొలతలు వేసి ఆర్టీసీ బోర్డు ఆధ్వర్యంలో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఇటీవలే ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ స్థలంలో నూతనంగా బస్టాండ్‌ను ప్రారంభించిన విషయం విధితమే. ఇక నుంచి బస్టాండ్ నిర్వాహణ బాధ్యతలు ఆర్టీసి తీసుకోనున్నట్లు డిపో అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఆర్టీసీ ఏఈ రహీమ్, డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, ఆర్అండ్‌బీ ఏఈ రవిచందర్, ప్రభుత్వ సర్వేయర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



మాట్లాడుతున్న రాజేష్‌నాయక్

కల్లూరు రూరల్: అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎల్‌హెచ్‌పీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్ ఖండించారు. శుక్రవారం కల్లూరు మండలం హనుమతండాలో మండలాధ్యక్షుడు నందూనాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో ఎస్టీ సంఘాలు ఐక్యవేదిక ఎల్‌హెచ్‌పీఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణానాయక్, జిల్లా అధ్యక్షుడు దశరథ్‌నాయక్, సత్యనారాయణ, వంశీనాయక్, భద్రూనాయక్, రాములు నాయక్, భాషనాయక్, రమణనాయక్, రాములు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు ప్రేరణ సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న ఎంపీపీ హరిప్రసాద్

ముదిగొండ: మండలంలోని వెంకటాపురం ఓ పంక్షన్‌హాల్‌లో శుక్రవారం ముదిగొండ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. ఈ ఏడాది పదో తరగతి సబ్‌జెక్టులు మారడంతో, సలభతరంగా ఉండే విధంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆయా సబ్జెక్టులవారిగా ఉపాధ్యాయులు వెంకటయ్య, ఎండీ మక్సూద్ అలీ, రవికుమార్, రామయ్య, హరికృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, ఆనంద్‌లు అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు ముదిగొండ జెడ్పీఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపీపీ హరిప్రసాద్ మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సభకు మండలంలోని 'పది'చదువుతున్న 600 మంది విద్యార్థులు ఈ సదస్సుకు హాజరైయ్యారు. కార్యక్రమంలో ఎంఈఓ రామాచారి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

కొణిజర్ల: గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభలు ఫిబ్రవరి 26న ఖమ్మం కృష్ణా ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నామని దానికి గ్రామీణ వైద్యులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కొణిజర్లలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రముఖ వైద్యులు ఈ సభకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటరామయ్య, రమేష్, కొండలరావు, నాగేశ్వరరావు, నాగేందర్, సురేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన నియోజకవర్గ సమావేశాన్ని..

కొణిజర్ల: ఈ నెల 23న వైరాలోని మిట్టపల్లి గార్డెన్స్‌లో జరిగే జనసేన వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు రామకృష్ణ, శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం వారు కొణిజర్లలో మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జీగా నియమితుడైన సంపత్ నాయక్ నేతృత్వంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తనికెళ్ల నుంచి వైరా ఆంజనేయ స్వామి దేవాలయం వరకు మోటర్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జనసేన కార్యకర్తలు పవన్ కల్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలన్నారు.

మరో స్వరాజ్య సమరం మోగించాలి

ముదిగొండ: బీసీ, ఎస్సీ, ఎస్టీలంతా ఐక్యమత్యంతో మరో స్వరాజ్య సమరం మోగించి అధికారంలోకి వద్దామని డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విషారదన్ మమరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాపురం, వనం వారికిష్టాపురం, చిరుమర్రి, సువర్ణాపురం, ముదిగొండలో స్వరాజ్య పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇన్‌చార్జి, లక్ష్మణ్, డీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు శంకర్, వంశీ, గిరి, స్వామి, సంజీవ్, శివరాజ్, అనిల్, బీసీ, ఎస్సీ ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మదన్‌లాల్ పరామర్శ

కారేపల్లి: వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ కారేపల్లి మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో పర్యటించారు. మండలంలోని అనంతారంతండా గ్రామంలో మృతి చెందిన బోడ మాంగిని, శాంతినగర్ గ్రామంలో మృతి చెందిన కొండూరి రామచంద్రయ్య మృతదేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు వాంకుడోతు జగన్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు జడల వసంత తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి ఎస్సై ఔదార్యం

కారేపల్లి: ఇద్దరు దివ్యాంగులకు కారేపల్లి ఎస్సై రామారావు కృతిరమ కాలు అందించి తన ఔనత్యాన్ని చాటుకున్నారు. మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన దేవళి, దుబ్బతండా గ్రామానికి చెందిన సర్వయ్య లు కాళ్లు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ఎస్సై వీరికి జైపూర్ ఫుట్ కృత్రిమ కాళ్లు అందించాలని శుక్రవారం వీరిని ఖమ్మం రోటరీ క్లబ్ భవనంలో కృత్రిమ కాళ్లు ఏర్పాటు చేసేందుకు కొలతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు ఎవరైన ఉంటే తనను సంప్రదించాలని కోరారు.

ఫొటోగ్రాఫర్లకు జాతీయ స్థాయి అవార్డులు



వైరా : ద్వితీయ బహుమతి అందుకుంటున్న గోపి



మధిర : బంగారు పతకం అందుకుంటున్న పార్వతి

వైరా/మధిర: ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యాన ఐటీడీఏ పరిధిలోని అరకులో నిర్వహించిన జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ వర్క్‌షాప్‌లో జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. గిరిజన సంప్రదాయాలు, జీవన విధానంపై తీసిన ఫొటోలకు గాను వైరా ఫొటోగ్రాఫర్ తేలపుట్ల చందు జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించగా, అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ అవార్డు అందజేశారు. అలాగే, మధిరకు చెందిన అంగడాల పార్వతి తీసిన ఫొటోలకు గాను బంగారు పతకం అందజేసి సన్మానించారు. ఇదే పోటీల్లో మధిరకు చెందిన చల్లపల్లి జ్యోతి, షేక్ అనీఫ్, కొత్తపల్లి కల్యాణ్ కూడా అవార్డులు కైవసం చేసుకున్నారు.

రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ప్రతిభ



సత్తుపల్లిటౌన్ : బహుమతులు అందుకుంటున్న టాలెంట్ స్కూల్ విద్యార్థులు



మధిర : వైష్ణవిని అభినందిస్తున్న శీలం వెంకటరెడ్డి

సత్తుపల్లిటౌన్: అక్షర నిర్మన్ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యాన శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జీకే మహామేధా టాలెంట్ టెస్ట్‌లో సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పరీక్షలో దండమూడి లక్ష్మీదుర్గ స్టేట్ టాపర్‌గా నిలిచి రూ.10వేల నగదు బహుమతి, చక్రపు సహస్ర ద్వితీయ బహుమతితో పాటు జలదాని తన్మాయ్, శ్రీజ, షేక్ పర్వీన్, ముదిగుండ్ల గీతాంజలి కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. వీరితో పాటు బెస్ట్ స్కూల్ అవార్డును కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, బెస్ట్ టీచర్ అవార్డుకు శంకర్ ఎంపిక కాగా, ట్రస్మా అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, అక్షర నిర్మల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగరాజు అవార్డులు అందజేశారు.

మధిర, కల్లూరు, తల్లాడ విద్యార్థులు..

మధిర/కల్లూరు/తల్లాడ: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్‌లో మధిరకు చెందిన కూరపాటి వైష్ణవి రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఆమెతో పాటు శిక్షణ ఉపాధ్యాయులు, హెచ్ఎంను భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి అభినందించారు. ఇక కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి సీహెచ్.షణ్ముఖ నాయుడు రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించగా, హెచ్ఎం గడిపర్తి మాధవరావుతో పాటు ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, సుమిత్ర, రవిరాజ్ అభినందించారు. ఇదే పరీక్షలో తల్లాడ బాలభారతి విద్యాలయం పదో తరగతి విద్యార్థిని పసుమర్తి యోగిత కూడా బహుమతి సాధించింది. ఆమెను కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, హెచ్ఎం ఉస్మాన్, ఉపాధ్యాయులు నర్సింహారావు, గౌసియాబేగం అభినందించారు.



కల్లూరు : షణ్ముకనాయుడిని అభినందిస్తున్న హెచ్ఎం



తల్లాడ : బహుమతి అందుకున్న యోగిత

ప్రజలకు అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం

కల్లూరు: స్వయం సహాయక సంఘాల మహిళలు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఐకేపీ ఏపీఎం ఎం.వెంకట్రామారావు, సీబీఓ ఆడిటర్ జనార్థన్ లు కోరారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం స్వయం సహాయక సంఘాలకు సమావేశం జరిగింది. సమావేశంలో అదే విధంగా తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అమలు చేస్తున్న బ్యాంక్ లింకేజి, శ్రీనిధి రుణాలు, బకాయిలు, కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్, సీఐఎఫ్ బ్యాంకు రుణాల గురించి వివరించారు. గ్రామ సమాఖ్యల ఆడిట్, స్వయం సహాయక సంఘాల గ్రేడింగ్ విధానాల గురించి సమీక్షించారు. ఎస్‌బీఐ మేనేజర్ శ్రీరామ్ బ్యాంక్ పథకాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ పీల్డ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, రీజనల్ ఆఫీస్ సిబ్బంది వెంకట్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పి.వెంకటేశ్వర్లు, పి.వెంకయ్య, టి.రాజ్యలక్ష్మి, సీహెచ్ శ్యామల, వి.వెంకట్రావమ్మ, ఎస్తేరు ఆనందకుమారి, జి.రాధా, అకౌంటెంట్ అపర్ణలక్ష్మి, ఉషోదయ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గుగులోత్ నిర్మల, పాకవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కంటి వెలుగు పరీక్షలు



తల్లాడ: పినపాకలో.. శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారామ్



బోనకల్: రామాపురంలో.. శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి ఉమారాణి

తల్లాడ: మండలంలోని బిల్లుపాడు, పినపాక గ్రామాల్లో శుక్రవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారామ్, డీఎల్‌పీఓ ప్రభాకర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లాడ మండలంలో 626 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 141 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రత్నమనోహర్, కంటి వెలుగు డాక్టర్లు రితూజ, ప్రియదర్శిని, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, సీహెచ్ఓ భాస్కర్, పీహెచ్ఎన్ రాజేశ్వరీ, వసంతకుమారి, ఏఎన్ఎంలు, అసిస్టెంట్ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బోనకల్: కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఉమారాణి అన్నారు. మండలంలోని రామాపురంలో కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుమాధవ్, ఎంపీఓ శాస్త్రీ, సీహెచ్ఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు, రామన్నపాలెం గ్రామాల్లో శుక్రవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 328 మందికి కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 112 మందికి కళ్లజోళ్లు అందజేయగా 25 మందిని ఆపరేషన్ కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సురేష్, వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వేంసూరు: వేంసూరులో రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం ప్రారంభించి పలువురి లబ్ధిదారులకు కళ్ల అద్దాలు అందించారు. అనంతరం మండలంలోని కల్లురుగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ కోలా వెంకటేశ్వరరావు, మరి కొంత మంది ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన సభకు వెళ్ళి వస్తుండగా ప్రమాదవశాత్తు గాయపడినవారిని ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్ల శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ సోమిరెడ్డి, తాతరెడ్డి, వెంకటేశ్వరరావు, వేంసూరు సర్పంచ్ పైజుద్దీన్ పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: రామన్నపాలెంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వీరబాబు